


# కాటికాపరి

- శనగవరపు బాల సుబ్రహ్మణ్యం

**ఉగాది పోటీలో తృతీయ బహుమతి పొందిన కథ**

తూర్పు దిక్కు ఎర్రబడుతుంటే రాత్రంతా! కాలిన శవం తాలూకు! కరుడు వాసనను ఆస్వాదిస్తూ ఆ శ్మశాన వాటికలో తాగి తూలుతూ తడబడుతున్న అడుగులతో కరకలాడుతున్న ఆకలి కడుపుతో ఆనందపు విషాదంతో కాలు కదుపుతున్నాడు, కాటికాపరి వీరయ్య. శవాలను తగలబెట్టడమే అతని ఉద్యోగం. అదే అతని జీవనాధారం. ఎంత మంది మరణిస్తే ఎన్ని శవాలు ఆ వాటికకు వస్తే అంత పరమానందం. అతని తండ్రికి, తాతకు అదే ఉద్యోగం. తరతరాల నుండి అదే వారి వంశాచారం. మదమెక్కిన సున్నిత శరీరాలను కాల్చడమే అతని జీవనం. తన కన్నకొడుకు కొండయ్యకు ఆ చావుబ్రతుకు అబ్బకూడదన్న ఆపేక్షతో, ఆశతో తన కొడుకును కలెక్టర్ చేయాలన్న కాంక్షతో చదివిస్తున్నాడు. ప్రతి పాడెకు, ప్రతి కట్టెకు వెలకట్టి, కట్టెను మిగలపెట్టి మిగిలినవి తగలబెట్టి సాధిస్తున్నాడు, సంపాదిస్తున్నాడు. జీవిత గమనం సాగదీస్తున్నాడు. ఆ శ్మశానానికి అతనే రారాజు, అతనే అధినాయకుడు.

కాటికాపరి వీరయ్య తూలుతూ తడబడుతూ తన పూరి గుడిసెలో అడుగుపెట్టాడు. ఆ ఇంట్లో పెరటివైపు వీరయ్య భార్య వెంకటలక్ష్మి, మరోవైపు ఇద్దరు కూతుర్లు, ఇంకోవైపు ఎం.ఎ. చదువుతున్న కొండయ్య పుస్తకం పట్టుకొని కుర్చీలో కూర్చోని చదువుకుంటున్నాడు. వీరయ్య రాకతో ముగ్గురు బిడ్డలూ క్షణం సేపు అతనివైపు చూశారు. వీరయ్య ఇల్లంతా కలయ తిరిగి భార్య వెంకటలక్ష్మి దగ్గరగా వచ్చాడు. భర్త వీరయ్యను గమనించిన లక్ష్మి ''అయ్యా కొండిగాడు కాలేజీ హాస్టల్‌కి రేపు వెళ్ళాలటయ్యా! మూడువేలు ఆడ కట్టాలంటున్నాడు'' అంది. వీరయ్య తాగిన మైకంలో తేలిపోతున్న కళ్లతో కొడుకు కొండయ్యను గమనించి ''ఒరీ కొండిగా! బాగా చదవరా నీకు దుడ్డులు దండిగా పంపిస్తారా! నీవు కలెక్టర్ కావాలిరా! జిల్లాకు నీవు రాజువి కావాలి. నేను ఈ శ్మశానానికి రాజుని. నీవు సదివి ఈ జిల్లాకు రాజువు కావాలి. సదువు సెప్పద్దిరా బుద్ధి, మాతాత సతకలేదు, మా అబ్బ సదవలేదు, నా సదువు సట్టుబడ్డలయిపోయింది. నీవు సదవాల, కలకటేరు కావాల, ఈ జిల్లాను ఏలాల. మన వంశం సిన్నది కాదురా! వీరబాహు వంశం. సత్యహరిశ్చంద్ర మారాజును సేవకుణ్ణి సేసుకున్న వంశంరా! రాజుసేత కల్లు కుండ మోయించిన వంశం మనదిరా! మన వంశం చాలా గొప్పదిరా. ఆ రాజును కూలీసేయడమే కాదురా ఆ మారాజు సేత కాలు పట్టించుకున్న వంశంరా మనది. అయినా కొండిగా, ఈ సావుబతుకు, సంపుడు బతుకు, కాల్చుల బతుకు నీకొద్దురా! నీవు సదవాల బాగా కట్టబడి సదవాల కలకటేరు కావాల! నే కట్టబడతారా! కట్టెకట్టెను పేర్చి మంట మంటను ఎగదోసి ప్రతి శవాన్ని కాల్చి కాల్చి, మసి మసి చేసి నీకు డబ్బులిస్తారా! సావకపోతారా నే కాల్చకపోతానా! నీకు రూపాయలు ఇవ్వకపోతానా! అంటూ భార్య వెంకటలక్ష్మిని చూసి ''లచ్చీ కొండిగాడు ఆడ ఏంతింటాడో ఏమో! ముక్కలేసి కూడొండు అందరం కూర్చోని తింటాం''.

''ముక్క తేవాలంటే పైసలెక్కడివయ్యా. పది దినాల నుండి శవాలు రాక, రూకలు ఎక్కడివయ్యా! నూకలు లేక కటకట లాడుతుంటే నీవేమో అప్పుచేసి మందు కొడుతుంటివి. కొండిగాడిని కాలేజీకి పంపాల, నీరజకు ఫీజు కట్టాల, చిన్నదెమో ఒక పైట కొంగుతో బడికి పోలేక సిగ్గు పడిపోతా ఉంది. ఈసారి శవం మీద మంచి చీర వస్తే చిన్న దానికి పావడా పైట కుట్టిస్తాం'' అంటూ గిన్నెల్లో అన్నం వేస్తుండగా వీరయ్య గుడిసె ముందుకు ఒక వ్యక్తి వచ్చి ఆగాడు. ఆ గుమ్మం దగ్గరకు ఎవరైనా వచ్చారంటే త్వరలో శవం వస్తున్నట్లు వీరయ్యకు అర్థమైపోతుంది!

★ ★ ★

గోవిందా! గోవిందా! దూరంలో శవం వస్తున్న ధ్వని.. కాటికాపరి వీరయ్య కట్టె కట్టె పేరుస్తూ దహనానికి సిద్ధం చేస్తున్నాడు. ఈ చర్యలో అతనికి భయం, బాధ ఉండవు. కాస్త కిరసనాయలు మిగుల్చుకోవడం, ఐదారు కట్టెలను దాచేయడం, తన సుంకం తీసుకోవడం, అర బాటిల్ లిక్కర్ తాగేయడం అతని విధానం. ఆ గమనంలో శవాల గోషలను వినడం అతని దిన చర్య. శవాన్ని తెచ్చి శ్మశానంలో దించారు. వీరయ్య కట్టె కట్టెను పేర్చడం పూర్తయింది. ఎవరో అంటున్నారు- బాగా బ్రతికిన కుటుంబం, కరువుతో పంటలు పండక, పిల్లల పెళ్ళిళ్లు చేయలేక, చేసిన అప్పులు తీర్చలేక, బ్యాంకులు లోన్లు ఇవ్వక, వెదజల్లిన విత్తనాలు పండక, తిండి గింజలు కూడా లేక కాలే కడుపుతో నకనకలాడే కుటుంబ భారం మోయలేక, అప్పులు తీర్చే శక్తిలేక, ప్రభుత్వ సహాయం చేతికి అందక, పైరుకు వేసే పురుగు మందు తాగి మరణించిన రైతు శవం.

వీరయ్యకు పాపం! పుణ్యం! పారమార్థం! వంటి వాటికి అర్థాలు తెలియవు. కట్టె కట్టెను పేర్చి పాడెమీద శవాన్ని పండపెట్టి మంట పెట్టడం, భుగభుగ మంటల్లో శవాలను కాల్చేయడం, సుంకం తీసుకోవడం అతని కర్తవ్యం.

సగం కాలిన శవాన్ని చూస్తూ తన గుడిసెలోకి వెళ్ళి కొడుకు కొండయ్యను కాలేజికి పంపించేశాడు. మండుతున్న శవం నుంచి చిటపట ధ్వని వస్తున్న వేళ మరో ఇద్దరు యువకులు స్కూటర్‌పై వచ్చి చావు కబురు చల్లగా చెప్పారు! ''మా కాలేజీలో మా క్లాస్‌మేట్ మరణించింది. శవం కాల్చేందుకు సిద్ధం చేయమన్నారు. కట్టెలకు పైకం, వీరయ్యకు సుంకం మొత్తం ఇచ్చేశారు. అతనిలో పరమానందం. కాలుతున్న శవం కాలుతూ ఉంటే మరో శవం రావడం, సుంకం చెల్లించేయడం అతనికి సంతోషదాయకం.

ఆ ఇద్దరు యువకులు వారిలో వారు మాట్లాడుకుంటున్నారు. మరణించిన ప్రమీల అందమైనది, చాలా మంచిది, తెలివైనది, క్లాస్‌రూమ్‌కు వెళుతున్న ప్రమీలను దారుణంగా చంపివేశాడు ప్రదీప్. ఆమె నేరం ఏమీ లేదు. పెదవి విప్పి మాట్లాడలేదట.. చిరునవ్వు నవ్వలేదట.. ప్రేమించమంటే ప్రేమించలేదట.. షికారుకు రమ్మంటే రానన్నదట.. సెల్‌ఫోన్ నెంబర్ ఇస్తే ఫోన్ చేయలేదట.. కొత్త సెల్ కొని ఇస్తే తీసుకోలేదట.. స్కూటర్ వెనక ఎక్కమంటే ఎక్కలేదట.. బస్సులో ప్రక్కన కూర్చోమంటే కూర్చోలేదట! అంతే ప్రమీలపై ప్రదీప్‌కు కసి పెరిగి ప్రేమ వికటించి కాలేజీలో విద్యార్థులందరి సమక్షంలో దారుణంగా కసి కసిగా పొడిచి పొడిచి పాశవికంగా హత్య చేశాడు. వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు మరణించిన ప్రమీల తాలూకు బంధువులు అందరూ వచ్చారు. శ్మశానం సందడిగా ఉంది. దింపుడుకళ్ళెం ఆశ తీరిపోయి శవాన్ని కిందకు దించారు. ఆ శవాన్ని గమనించాడు వీరయ్య. శవంపైన కొత్త చీర కప్పి ఉంచారు. అతని కళ్ళు దానిమీద పడ్డాయి. శవం చుట్టూ జనం.. ఒక్కొక్క చీర ప్రక్కకు విసిరేస్తున్నాడు. చివరిగా శవానికి కట్టిన తాళ్ళను తెంపేశాడు. పురోహితుని మంత్రోచ్ఛారణ పూర్తి అయిన తరువాత అందమైన ముఖవర్చస్సు ఉన్న ప్రమీల శవాన్ని పాడెపైకి చేర్పించాడు. వచ్చినవారు చివరి చూపు పూర్తి అయిన తర్వాత శవ దహనం ఆరంభమయింది. అక్కడికి వచ్చిన అందరిలో ప్రమీలపైన సానుభూతి, ఆమెను దారుణంగా చంపిన ప్రదీప్‌పై కోపం, ప్రతీకారం తీర్చుకోవాలన్న ఉక్రోషంతో ఏవో నినాదాలు చేస్తున్నారు. వీరయ్యకు అవేవీ తలకెక్కడంలేదు. ఆ శవం తాలూకు కొత్త బట్టలు తన బిడ్డలకు పనికి వస్తాయన్న ఆశతో ఒక విధమైన పరమానందంతో చితిని ఎగదోస్తున్నాడు. అందమైన ఆ దేహాన్ని భుగ భుగమని మండిస్తున్నాడు. అగ్నిజ్వాలల్లో ఆ శరీరం మాడిపోతున్నది. బూడిదగా మారిపోతున్నది.

★ ★ ★

దినం, దినం లెక్కలు మారిపోతున్నాయి. ఒకదాన్ని ఒకటి లెక్కించుకుంటూ, వీరయ్య బతుకు భారంగా సాగిపోతున్నది. ఆ శ్మశానానికి శవం వచ్చి ఆ నాటికి పదనైదు రోజులైంది. తాగిన మైకంతో గుడిసె ముందు నిలిచి ఉన్న ఆ వేళ ఒక పోలీసు కానిస్టేబుల్ వచ్చి వాలాడు.

"వీరయ్యా! ఈ రోజు పన్నెండు శవాలు వస్తున్నాయి. అన్నింటికీ సిద్ధం చేయమన్నాడు. వీరయ్యలో ఎక్కడలేని ఉత్సాహం.. ఒకటి రెండు కాదు పన్నెండు శవాలు, శవానికి ఇంత అని పన్నెండు శవాలకు లెక్కగట్టి చెప్పాడు. కానిస్టేబుల్ నోట్ల కట్టలు వీరయ్య చేతికిచ్చాడు. వీరయ్య కట్టెలు, కిరసనాయిల్ కోసం పరుగులంగించుకున్నాడు. గంటలలో కట్టెలు శ్మశానికి వచ్చేశాయి. "మొదట మూడు శవాలు వస్తాయి. రాత్రికి మిగిలిన శవాలు వస్తాయి. మొదట వచ్చే మూడు శవాల్లో ఒకటి మా ఎస్.ఐ దొరది, మిగిలిన రెండు మా పి.సీ.లవి. నక్సలైట్ల మందుపాతరలో మా ఎస్.ఐ. దొర, పి.సీ.లు చనిపోయారు. మిగిలిన తొమ్మిది మంది నక్సలైట్లనీ మా ఎస్.పి. దొర చెట్లుకు కట్టేసి కాల్చి చంపేసి ఎదురుకాల్పులలో చంపేసినట్లు చిత్రించేశాం. వాళ్ళు ఎవరైనదీ మాకు తెలీదు. అడవి పక్కనే ఉన్న హాస్టల్‌లోకి వెళ్ళి నక్సలైట్లని కాల్చి చంపేశాం. మా ఎస్.ఐ దొర శవాన్ని జాగ్రత్తగా మంచిగా కాల్చాలి, మా ఎస్.పి. దొర కూడా వస్తున్నారు. ఏ మాత్రం ఏమరుపాటుగా, అజాగ్రత్తాగ వున్నావో? నిన్ను కూడా బొక్కలో ఏస్తా గుర్తుంచుకో!" అని వీరయ్యను హెచ్చరించాడు పోలీసు కానిస్టేబుల్.

కట్టెలు పేరుస్తున్న వీరయ్య ఇద్దరు పి.సి.లను చూసి చిరునవ్వుతో దొరా! మా తాతయ్య, నాయన ఒక విషయం చెప్పారు దొరా.. ఈడకొచ్చే వాళ్ళు ఏడ పుట్టారో? ఏడ పెరిగారో? ఓరికి పుట్టారో? ఓరు పుట్టించారో? ఏటి సదివారో? ఓరు సదివించారో? ఓరు సదువు నేర్పించారో? ఎందుకు సచ్చారో? ఎవరు సంపారో? వారి కులమేటి, వారి మతమేటి, వారి వయసేమిటి నాకు ఎందుకు దొరా.. నాకు కావలసింది వారిని తగలపెట్టేందుకు కట్టెలు, కిరసనాయలు నా సుంకం. మీకు నచ్చితే మీరు మెచ్చితే పాడేమీద మీరు ఏసే కొత్త బట్ట.. ఇవే నాకు కావాల. ఇక మీ విచారింపులు, మీ ఏడుపులు నాకెందుకు? దొర అయినా! దొంగయినా! రాజైనా! మంత్రయినా! పాడె ఎక్కినాక, నాకాడికి వచ్చినాక, పండ పెట్టి అగ్గిపెట్టి, మసి మసి చేసిస్తా దొర అదే నా పని. మీకు తెలవదు కావాల, కిట్టపరమాత్మ ఆపైనున్న దేవుడు అంతటా అలుముకున్న దేవుడు, భగవత్‌గీతలో చెప్పాడట. ఎవరి పని వారు చేయాలన్నాడట. పని మారితే ఆ పని చేయకపోతే నరకానికి ఎల్లిపోతారట. ఈ జీవుడికి ఆ దేవుడికి దగ్గర చుట్టరికం వున్నదట. ఈడకొచ్చినాక జీవుడిని దేవుడిని మంటలో కలిపేసే మధ్యనున్న కాపరులం మనమేనన్నాడు మా అయ్యా, మా తాతయ్య. అందుకే దొర ఈడకొచ్చే శవాలన్నింటికీ నేనే చివరి చుట్టాన్ని. కట్టెలు పేర్చి పేర్చి పాడె మీదకు శవాలను ఎక్కించి మంట పెట్టి నా సేతులు కరుడుకట్టిపోయినాయి. నా మనసుకు బాధలేదు, నాకు అదంటే ఏమిటో తెలియదు" అన్నాడు.

కొన్ని క్షణాలలో నాలుగు వ్యాన్లు వచ్చి వాలాయి. ఆ మరుభూమి అంతటా జనం అంబులెన్స్ నుంచి ఎస్.ఐ. ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ల శవాలను కిందకు దించారు. తతంగం పూర్తిఅయిన తరువాత పాడె మీద నుంచి కాష్టం మీదుకు శవాలను చేర్చారు. అందరిలో విషాదం. పోలీసులు ఏవో నినాదాలు చేస్తున్నారు. అత్యధికులు భోరున ఏడుస్తున్నారు. మరణించిన పోలీసులకు మిగిలిన పోలీసులందరూ నివాళులర్పించిన తర్వాత శవ దహనం ఆరంభం అయింది.



ప్రమీలపైన సానుభూతి, ఆమెను దారుణంగా చంపిన ప్రదీప్‌పై కోపం, ప్రతీకారం తీర్చుకోవాలన్న ఉక్రోషంతో ఏవో నినాదాలు చేస్తున్నారు. వీరయ్యకు అవేవీ తలకెక్కడంలేదు. ఆ శవం తాలూకు కొత్త బట్టలు తన బిడ్డలకు పనికి వస్తాయన్న ఆశతో ఒక విధమైన పరమానందంతో చితిని ఎగదోస్తున్నాడు. అందమైన ఆ దేహాన్ని భుగ భుగమని మండిస్తున్నాడు. అగ్నిజ్వాలల్లో ఆ శరీరం మాడిపోతున్నది.



"కాటికాపరి" నా ఊహాపథంలో చిత్రించుకున్న కథ. ఈ ఇతి వృత్తం నేటి సామాజిక, సమకాలీన సమస్యకు చెందినది అన్నదే నా విశ్వాసం.

రచయితగా నేను క్రితంలో నవలలు "దేవదాసు బ్రతికాడు", "బహుదూరపు బాటసారి", "దాహం దాహం", "పోలీస్ టెర్రరిస్ట్","మీరే న్యాయ నిర్ణేతలు", "అగ్నికణం", "తలాక్ తలాక్" "గీతాసారం" ('భగవద్గీత'కు నవలారూపం'), "ఈదేశం" గేయ కావ్యం, తదితర నవలలు, వేలాది వ్యాసాలు వివిధ పత్రికలలో వ్రాశాను.

కథగా "కాటికాపరి" నా తొలి ప్రయత్నం.

**శనగవరపు బాల సుబ్రహ్మణ్యం**
**8-1-29, బ్రాహ్మణ వీధి, కోవూరు (మం)**
**నెల్లూరు జిల్లా**

వీరయ్య ఉత్సాహంతో పక్కనే ఉన్న గుడిసెలోకెళ్ళి "లచ్చీ ఈ రోజు పండగే! మనకాడికి పన్నెండు శవాలు వచ్చాయి. ఈ డబ్బు కొండిగాడికి పంపించేయి. మాపిటేల ముక్కలొండు, నేను ముక్కులదిరేలా మందు తాగుతా! శవాలన్నీ పాడెక్కినాక అన్నింటినీ మసిచేసినాక మళ్ళీ తాగి అదరకొట్టే పాట పాడి చిందులేస్తా. లచ్చీ నా కొడుకు కొండిగాడు కలెక్టరే నేను ఈ శ్మశానానికి రారాజునే, అని అంటూ భార్య వెంకటలక్ష్మిని క్షణం సేపు ముద్దాడి శ్మశానంలోకి వెళ్ళిపోయాడు.

మండుతున్న శవాల నుండి కరుడు వాసన వస్తుంటే మంటల సెగలు భుగ భుగమంటున్నాయి. కాలం ఎవరి కోసమూ ఆగక సాగిపోతున్నది.

పోలీసులు మరో తొమ్మిది శవాలను అంబులెన్స్‌లో తెచ్చి ఆ శ్మశానంలో దించారు. పోస్టు మార్టమ్ చేసిన ఆ పార్థివ శరీరాలను మూడింటిని పాడెమీదకు ఎక్కించి నిప్పు పెట్టాడు. వాళ్ళు ఎవరైనది, ఎక్కడి వాళ్ళన్న విషయం వీరయ్యకు అవసరం లేదు. పోలీసులే ఆ శవాలకు బంధువులు. త్వరగా కాల్చమని వీరయ్యను తొందర పెడుతున్నారు. ఆ సమయంలో రెండు కార్లలో మరి కొందరు ఆతృతతో అక్కడికి వచ్చి ఎస్.పిని అడుగుతున్నారు. మా బిడ్డ పోలీసు కాల్పులలో మరణించాడట. మావాడు ఏమైనా ఆ శవాలలో వున్నాడని మా అనుమానం, ఒక్కసారి ఆ శవాలను చూడనివ్వమని ప్రాధేయపడుతున్నారు. ఎస్.పి. విసుగ్గా, వీరయ్యను పిలిచి చాపలతో చుట్టిన ఆ శవాలను చూపించమన్నాడు. అప్పుడే అగ్గిపెట్టిన ఆ శవాలలో వారి బిడ్డలు లేరు. వీరయ్య నేల మీదున్న శవంపై తెర తొలగించాడు వాళ్ళ బిడ్డకాదు, మరో శవం చాప తీశాడు, ఆ శవాన్ని చూశాడు. వీరయ్యలో చలనం ఆరంభమైంది. ఆవేదన ఎగదన్నుకొచ్చింది. ఆవేశం అంచులు దాటింది. క్షణంసేపు చుట్టూ చూశాడు. బిగ్గరగా ఓరీ కలకటేరు కొండిగా! సచ్చి నాకాడికే వచ్చినావటరా.. ఓరు సంపినారు? ఎందుకు సచ్చినావురా? ఓరి కొండిగా! ఆ అరుపు దూరంలో గుడిసెలో ఉన్న లచ్చికి వినిపించింది. పరుగు పరుగున శ్మశానంలోకి వచ్చింది. కొడుకు కొండయ్య పార్థివ శరీరం.. చుట్టూ కాలుతున్న శవాల భుగ భుగ మంటలు.. మసి మసి అయిపోతున్న పోలీసులు.. మంటలలో నుసి నుసిగా కాలిపోతున్న నక్సలైట్లు! ★